Total income from operations(Net)	**1,026.47**	1,116.50	973.23	**4,056.34**	2,848.34
Net Profit/(loss) for the period before tax,Exceptional and/or Extraordinary items.	**(1.42)**	(1.73)	96.43	**123.86**	244.78
Net Profit/(loss) before tax and after Exceptional and/or Extra ordinary items	**(1.17)**	(1.73)	96.31	**206.25**	260.62
Net Profit/(loss) after tax and after Exceptional and/or Extra ordinary items	**(1.17)**	(1.73)	83.96	**206.25**	260.57
Total Comprehensive income for the period [comprising profit/(loss) for the period (after tax) and other comprehensive income (after tax)	**(1.17)**	(1.73)	83.96	**206.25**	260.57
Paid-up equity Share Capital(Face Value of Rs.10/- each)	**1,746.30**	1,746.30	1,746.30	**1,746.30**	1,746.30
Other Equity as shown in BS	**(352.53)**	(351.36)	(558.78)	**(352.53)**	(558.78)
Earnings Per Share (for continuing and discontiued operations)(Rs.10/- each)					
Basic:	**(0.01)**	(0.01)	0.48	**1.18**	1.49
Diluted:	**(0.01)**	(0.01)	0.48	**1.18**	1.49

NOTE
1 The above results have been reviewed by the audit committee and approved by the Board of Directors at their meeting held on Thursday, 22nd May 2025. The statutory auditors have issued unmodified opinion on the above results.
2 The Financial Results of the Company have been prepared in accordance with Indian Accounting Standards (Ind AS) prescribed under Section 133 of the Companies Act 2013 read with the Companies (Indian Accounting Standards) Rules, 2015.
3 The format for quarterly results as prescribed in SEBI's Circular CIR/CFD/CMD/15/2015, dated 30th November 2015, has been modified to comply with requirements of SEBI's circular dated 5th July, 2016.
4 The Company is engaged in Trading in LPG and leasing out bottling plants temporarily. There are no other reportable segments as per Indian Accounting Standard (Ind AS - 108).
5 The above is an extarct of the detailed format of Quarterly and Yearly Audited Financial Results filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing and other Disclosure Requirments) Regulations 2015. The full format of Quarterly and Yearly Audited Financial Results are avialable on the stock Exchange website (www.bseindia.com) and on the Company's website (www.kabsons.co.in)
6 The statement includes the results for the quarter ended March 31, 2025 and December 31, 2024 being the balancing figures between audited figures in respect of the full financial year and the published year to date figures upto the end of third quarter of the respective financial year, which were subjected to limited review.
7 Deferred Tax is not considered keeping in view the probability that the Company may not earn taxable profits in the near future.

For **Kabsons Industries Limited**
Sd/-
(Rajiv Kabra)
Managing Director
DIN:00038605

Place:Hyderabad
Date:22.05.2025

దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై త్వరలో నిర్ణయం

● మంత్రి సీతక్క

హైదరాబాద్,ఆంధ్రప్రభ: దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగుల శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హామీ ఇచ్చారు. దివ్యాంగుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. గురువారం సచివాలయంలో మంత్రి సీతక్కను దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. దివ్యాంగుల వివాహాలకు పెళ్లి కానుక రూ. లక్షకు పెంచడంతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించేందుకు సహకరించినందుకు గానూ కృతజ్ఞతలు తెలిపారు. వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు డైనంపల్లి మల్లికార్జున్ , వికలాంగుల హక్కుల నేత రాజేందర్‌తో పాటు ఇతర ప్రతినిధులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

ఎంపీడీవోల బదిలీలకు త్వరలో ఆమోద ముద్ర!

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పరిపాలనా సౌలభ్యం కోసం యంత్రాంగంలో మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టిన ప్రజా ప్రభుత్వం క్షేత్రస్థాయిలోనూ ప్రక్షాళనకు సిద్ధమైంది. ఏళ్ల తరబడి ఒకేచోట పాతుకుపోయిన మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు (ఎంపీడీవోలు) స్థానచలనం కల్పించడం ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో రాజకీయ జోక్యం లేకుండా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. దీంతో లోక్‌సభ ఎన్నికల సమయంలో బదిలీ అయిన ఎంపీడీవోలకు ఊరట లభించనుంది. ఫిబ్రవరి 2024లో బదిలీ అయిన 350 మందికి పైగా ఎంపీడీవోల బదిలీలు చేపట్టాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ నిర్ణయించింది. ఈమేరకు ఎంపీడీవోల అభ్యర్థనలకు సానుకూలంగా స్పందించింది. ఎంపీ డీవోలను వారి సొంత నియోజకవర్గాలకు కాకుండా ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాలని గ్రామీణాభివృద్ధిశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎంపీడీవోల బదిలీలఫైలు పై మంత్రి సీతక్క సంతకం చేయడంతో ఆ ఫైలు సీఎం పేషికి వెళ్లింది. సీఎం సంతకం చేసిన వెంటనే బదిలీల ప్రక్రియ ప్రారంభం కానుంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా 395 ఎంపీడీవోలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఎన్నికలు ముగిసిన వెంటనే అధికారులను తిరిగి పూర్వ స్థానాలకు బదిలీ చేసేవారు. కానీ ఈసారి 20 నెలలైనా స్పందించక పోవడం పట్ల ఎంపీడీవోలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో వారి వినతులను పరిగణనలోనికి తీసుకున్న ప్రభుత్వం సానుకూలంగా స్పందించనుంది.

పండుగలా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

● సమన్వయంతో ఏర్పాట్లు చేయండి

●సీఎస్ రామకృష్ణారావు ఆదేశాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలని ఉన్నతాధికారులను సీఎస్ రామకృష్ణారావు ఆదేశించారు. ఈ వేడుకలకు కావలసిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు గురువారం ఉన్నతాధికారులతో డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమా వేశమై సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు సీఎస్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుగా గన్‌పార్క్‌ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం పరేడ్ గ్రౌండ్ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ఈ వేడుకల ఏర్పాట్లపై ప్రతి శాఖ నుంచి ఒక నోడల్ అధికారిని నియమించి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పరేడ్ గ్రౌండ్‌కు వచ్చే వాహనాలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేసి ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని వాటర్ ప్రూఫ్ షామియానాలు, బారికేడింగ్, సైనేజెస్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ శాఖను ఆదేశించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయాలని సమాచార శాఖ కమిషనర్‌ను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు.

పుష్కరాలకు వెళుతూ... తిరిగిరాని లోకాలకు

● కమలాపూర్ క్రాస్ వద్ద కారు, ఆటో ఢీ

● ఇద్దరు మృతి.. ఎనిమిది మందికి గాయాలు

● మృతులు కుమ్మరిపల్లి వాసులు

భూపాలపల్లి, ఆంధ్రప్రభ ప్రతినిధి : సరస్వతీ పుష్కరాలకు వెళుతున్న ఓ ఇద్దరు ప్రమాదంలో చిక్కుకుని మృత్యువాత పడడంతో వారి స్వగ్రామమైన కుమ్మరి పల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. గురువారం జాతీయ రహదారిలో భూపాలపల్లి మండలం కమలాపూర్ క్రాస్ వద్ద కారు, ఆటో ఢీకొని ఇద్దరు మృతి చెందగా, మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఇందులో ముగ్గురిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. స్థానికులు కథనం ప్రకారం భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్‌పాక శివారు కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన ఎనిమిది మంది ఆటోలో పుష్కర స్నానాలకు బయలుదేరి వెళ్లారు. మార్గ మధ్యలో కమలాపూర్ క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న కారు, ఆటో ఢీకొట్టాయి. ఆటోలో ఉన్న ఎనిమిది మందితోపాటు కారులో ప్రయాణం చేస్తున్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని భూపాలపల్లి జిల్లా వంద పడకల ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో శ్రీరాముల విష్ణు (21), గుంటూరు రజి(32) మృతి చెందారు. గాయపడిన గుంటుకు నరసింహ, గుంటుకు సరోజన, శ్రీరాముల వివన్, ఎండి అజిత్ (ఆటో డ్రైవర్) గుంటుకు సంధ్య, శ్రీరాముల శోభ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందులో నరసింహ, ఫిష్రూత్, సరోజనలను ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కారులో ప్రయాణం చేస్తున్న ఇద్దరు ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరారు. వారిద్దరిది హైదరాబాద్‌కు చెందిన వారిగా సమాచారం. మృతి చెందిన విష్ణు, రజిత కుమ్మరిపల్లి వాసులు. ప్రమాదం జరిగిన సమాచారం తెలిసిన వెంటనే కుమ్మరిపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

టిప్పర్ ఢీకొని మహిళ మృతి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో టిప్పర్ ఢీకొని మహాముత్తారం మండలం మీనాజీ పేట గ్రామానికి చెందిన జిల్లెల రాజమ్మ (65) అనే మహిళ మృతి చెందింది. ఆమె రోడ్డు దాటు తుండగా వేగంగా వచ్చిన టిప్పర్ లారీ ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదానికి కారణమైన లారీని డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని భూపాలపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు.

హైదరాబాద్ పాతబస్తీని మరింత అభివృద్ధి చేస్తాం

●రూ. 19,579 కోట్లతో మూడు ప్రాంతాలకు మెట్రో రైల్

●హైదరాబాద్ అభివృద్ధికి రూ. 10వేల కోట్లు

●రూ. 7400 కోట్లతో గోదావరి జలాలు

●రూ. 2714 కోట్లతో మెట్రో రైల్ విస్తరణ

●రూ. 3840 కోట్లతో 39 ఎస్టీపీలు నిర్మాణం

●పాత నగరం అభివృద్ధి పురోగతిపై సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: హైదరా బాదును ప్రపంచ నగరంగా తీర్చిదిద్దడానికి ఎన్ని నిధులైన వెచ్చించడానికి సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు. హైదరాబాద్ మహానగరాన్ని ప్రపంచ నగరంగా తీర్చిదిద్దడానికి ఎన్ని నిధులైన వెచ్చించడానికైనా ఆయన సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. గురువారం సచివాలయంలో పాత నగరం అభివృద్ధి పురోగతి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహా మేరకు ఓల్డ్ సిటీ అభివృద్ధిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నిర్వహించిన ఈ సమావేశానికి హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ పార్లమెంటు పరిధిలోని శాసనసభ్యులు హాజరయ్యారు.

హైదరాబాద్ పార్లమెంటు పరిధిలోని చార్మినార్, మలక్ పేట్, కార్వాన్, యాకుత్ పురా, చంద్రయాణ్ గుట్ట, బహదూర్ పురా, నాంపల్లి అసెంబ్లీ నియో జకవర్గాల్లో కొనసాగుతున్న అభి వృద్ధి పురోగతి పనులపై ఒక్కొక్కటిగా సమీక్షించారు. వాటి పురోగతి గురించి అధికా రులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ హైదరాబాద్ పాత నగరంలో ఉన్న వారసత్వ నిర్మాణాలను కాపాడుకుంటూ పాత నగరాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని చెప్పారు.

హైదరాబాద్ నగర అభివృద్ధికి గత బడ్జెట్‌లో రూ. 1000 కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. హైదరాబాద్ మహానగర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని ముందుకు వెళుతుందని, మూసి పునర్జీవం, మెట్రో రైల్ విస్తరణ, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున హైదరాబాద్ మహానగర అభివృద్ధికి నిధులు ఖర్చు చేయ లేదని, ఆ ఘనత మా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నగర ప్రజల తాగునీటి కోసం రూ. 7400 కోట్లతో గోదావరి నది జలాలు తీసుకొస్తున్నామన్నారు. హైదరాబాద్ నగరవాసు లకు కృష్ణా, గోదావరి నదీ జలాల ద్వారా తాగునీరు అందించింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనని, గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న పాలకులు అదనంగా ఒక్క ఎంఎల్డి నీటిని హైదరాబాదుకు తీసుకురాలేదన్నారు.

రానున్న ఐదు సంవత్సరాలకు హైదరాబాదు నగర వాసులకు సరిపోను మంచినీటిని సరఫరా చేయడానికి రూ. 7400 కోట్లతో గోదావరి ఫేజ్ 2, ఫేజ్ -3 ద్వారా 20 టీఎంసీల గోదావరి నీళ్లను తీసుకు రానున్నమని చెప్పారు. ఇందులో ఐదు టీఎంసీలు మూసి పునర్జీ కోసం, 15 టిఎంసిలు హైదరాబాద్ నగర ప్రజల తాగు నీటికి వాడుతామని వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో 2014 ముందు ఆనాటి ప్రభుత్వాలు 25 ఎస్టీపీలు నిర్మాణం చేయగా, 10 సంవత్సరాల కాలంలో గత పాలకులు కేవలం 20 ఎస్ టి పి ల నిర్మాణం చేపట్టారని, ప్రజా ప్రభుత్వం ఈ ఒక్క సంవత్సరంలోనే రూ. 3840 కోట్లతో 39 ఎస్టిపిలను నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. చాంద్రయణగుట్ట నియోజకవర్గంలోని నిజాం కాలం నాటి 156 కిలోమీటర్ల పొడవున్న మురుగునీటి వ్యవస్థను పూర్తిగా రూ. 301 కోట్లతో ఆధునికరిసున్నామని చెప్పారు. నగరంలో మెట్రో రైల్ విస్తరణకు రూ. 2714 కోట్లతో ఎంజీబీఎస్ నుంచి చంద్రయాణ్ గుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మేర మెట్రో రైల్ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపించామన్నారు. రూ. 19,579 కోట్లతో జేబీఎస్ నుంచి మేడ్చల్, జేబీఎస్ నుంచి షామీర్‌పేట్, శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో రైల్ విస్తరణకు సంబం ధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించా మన్నారు. పాత నగరంలో ఇప్పటి వరకు 42 విద్యుత్తు సబ్ స్టేషన్‌లు ఉండగా ఈ సంవత్సరం అదనంగా 18 సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.మీ మీ అసెంబ్లీ నియోజక వర్గంలో అంబేద్కర్ నాలెడ్జీ సెంటర్ ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని హైదరాబాద్ పార్లమెంట్ పరిధి లోని ఎమ్మెల్యేలకు సూచించారు. పాత నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అగ్ని ప్రమాదాలు పునారావృతం కాకుండా పకడ్బందీ చర్యలు...

ఓల్డ్ సిటీ, గుల్జర్ హౌస్ సమీపంలో అగ్ని ప్రమాదం జరిగి ఇటీవల 17 మంది చనిపోవడం చాలా బాధాకరమని, ఇది ప్రమాదమే అయినప్పటికీ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోకపోతే చరిత్ర క్షమించదని అన్నారు. హైదరాబాదులో అగ్నిప్రమాదాల నివారణకు ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిటీ వేశారని, ఆ నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వ నిర్ణయం తీసుకొని చేపట్టే సంస్కరణలకు ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరిం చాలన్నారు.

పాలమూరు-రంగారెడ్డి కేసును నీరుగార్చింది మీరే

●కేటీఆర్ విమర్శలకు పీసీసీ చీఫ్ కౌంటర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంపై బీఆర్ఎస్ నేత నాగం జనార్ధనరెడ్డి దాఖలు చేసిన కేసును బీఆర్ఎస్ నేతలు నీరుగార్చారని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. నాగం బీఆర్ఎస్‌లో చేరక ముందు పూర్తి ఆధారాలతో సహా కేసు వేశారని, ఆయన్ను మీ పార్టీలో చేర్చుకొని కేసును బలహీనం చేశారని చెప్పారు. ఈ మేరకు గురువారం తాను మాట్లాడిన ఒక వీడియోను టీపీసీసీ చీఫ్ గురువారం విడుదల చేశారు. న్యాయ స్థానం తీర్పు తర్వాత బీఆర్ఎస్ నేతలు గొప్పలు చెప్పు కుంటున్నారని, నిజంగా ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరగలేదని అనుకుంటే ఏ విచారణ కావాలో సీఎం రేవంత్ రెడ్డిని కోరాలని డిమాండ్ చేశారు. సీబీడీ విచారణ కావాలా ? జ్యూడీషియల్ విచారణ కావాలో తేల్చుకోవాలని సూచిం చారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై న్యాయ స్థానం తీర్పు తమకు అనుకూలంగా వచ్చినట్లు, తామంతా నీతిమంతులైనట్లు చెప్పేందుకు కేటీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పార్టీలో ఉన్న నేత పార్టీ అధినేత కేసీఆర్‌పై ఎలా కొట్లాడతారని, అందుకే కేసు వీగిపోయిందని ప్రశ్నించారు. తామంతా నీతిమంతులమని, చేసిన అవినీతి మాయమైనట్లు చెప్పుకోవడం కాదు..రాష్ట్ర ప్రభుత్వాన్ని మళ్లీ విచారణ జరిపించాలని కోరాలని ఆ తర్వాత సంబంధిత దర్యాప్తు సంస్థలు ఏ తీర్పు చెబితే దానికి కట్టుబడి ఉందామని మహేష్‌కుమార్ గౌడ్ చెప్పారు.

'కాళేశ్వరం కమిషన్‌ను గౌరవించాలి'

హైదరాబాద్,ఆంధ్రప్రభ: కాళేశ్వరం అక్రమాలపై విచారణ జరుపుతున్న ఏకసభ్య కమిషన్, రిటైర్డ్ చీఫ్ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను అగౌరపర్చే విధంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడడం మానుకోవాలని, కమిషన్‌ను గౌరవించి దర్యాప్తుకు సహక రించాలని పీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ సూచిం చారు. కేసీఆర్ లాంటి వాళ్ళు చట్టాలను, రాజ్యాంగాన్ని ఉల్లం ఘిస్తే ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని, అది సమచితం కాదని వ్యాఖ్యా నించారు. గురువారం గాంధీభవన్‌లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆనాడు ముఖ్యమంత్రి హోదాలో ఇం జ నీర్‌గా కూడా వ్యహరించారని, దీంతో సమస్య మొదలైందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో రూ.లక్షకోట్ల అవినీతి జరిగిందని, లక్ష మందికి పైగా యువత ఉపాధి కోల్పోయారని, అవినీతిలో నేతలు పోటీ పడ్డారని చెప్పారు. ఈ ప్రాజెక్టు నిర్మా ణంలో అక్రమాలతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్న మైం దని, విలువైన భూములను, సంపదను కొల్లగొట్టి సొంత ఆస్తులను పెంచుకుని ప్రజలకు తీవ్రమైన అనాయం చేశారని ధ్వజమెత్తారు.

తిరుమలలో అన్యమత ప్రార్థన

తిరుమల, ఆంధ్రప్రభ ప్రతినిధి: పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల కొండపై అన్యమతస్తులకు చెందిన ఫోటోలు, చిత్రపటాలు నిషేదం. అలాగే ఇతర మతస్తులు ప్రార్ధనలు చేయడం కూడా నిషేదం. అలాంటి పవిత్రమైన కలియుగ వైకుంఠనాథుడు కొలువైన వేంకటేశ్వరస్వామివారి సన్నిధిలో ముస్లిం మతానికి చెందిన నమాజ్ చేయడం అనేది పెద్ద ఎత్తున విమర్శలకు తావిస్తోంది. తిరుమల కొండ పైన అది కాడ కళ్యాణ వేదికలో శ్రీవారి విగ్రహం ముందు నమాజ్ చేయడం ఆ వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్ కావడం చర్చనీయాంశం అయింది. పురోహిత సంఘం వద్ద ఉన్న ఖాళి ప్రదేశంలో అన్యమతస్తుడు నమాజ్ చేయడం కలకలం రేపుతోంది. స్థానికులు అందించిన సమాచారంతో విజిలెన్స్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకునేలోపే సదరు వ్యక్తి అక్కడి నుంచి వెళ్ళిపోయాడు. కాగా అతను తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించి కారు నెంబర్ ఆధారంగా టిటిడి విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

●వర్షాలతో ఇబ్బందులు పడొద్దు ●కలెక్టర్లతో సీఎస్ సమీక్ష

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ధాన్యం కొనుగోలు విషయంలో కలెక్టర్లు ఎస్ఓపి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్) ఖచ్చితంగా అనుసరించాలని, అనూహ్య వర్షాల వల్ల ధాన్యానికి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు తీసు కోవాలని అన్నారు. రాష్ట్రంలో సరిపడిన పరిమాణంలో డిఏపీ, కాంప్లెక్సులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల ముప్పును అరికట్టేందుకు జిల్లా స్థాయి, మండల స్థాయి, టాస్క్‌ఫోర్స్ సమావేశాలు వెంటనే నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయం, సరఫరాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులతో కలసి ప్రెస్‌మీట్ నిర్వహించి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన ముందు జాగ్రత్త చర్యల వివరాలను ప్రజలకు తెలియ చేయాలని కలెక్టర్లకు సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో తెరచి ఉన్న నాలాలు, మాన్‌హోల్స్ మూసి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాల కార ణంగా నగరంలో ట్రాఫిక్ అంత రాయం కలగ కుండా జాగ్రత్త వహిం చాలని అన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తీసు కోవాల్సిన చర్య లపై, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు గురు వారం జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

భారీ వర్షపాతం కారణంగా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రీమాన్సూన్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ధాన్యం, పత్తి కొనుగోలు, పంట నష్టం జర గకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇతర వ్యవసాయ కార్యకలాపాలపై సమీక్షించారు. అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులను రెవెన్యూ (డిజాస్టర్ మేనేజ్ మెంట్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ కలెక్టర్లకు వివరించారు.

రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. తదుపరి పదిహేను రోజులు జిల్లాలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. డీజీ ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి మాట్లా డుతూ వర్షాల కారణంగా ప్రాణ నష్టం జరగకుండా నివారించేందుకు ఫైర్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాలలో వరద ముంపు ఏర్పాడితే కాపాడేందుకు ప్రత్యేక బృందాలను మోహరించామని తెలిపారు. సివిల్ సప్లైస్ ముఖ్య కార్యదర్శి డిఎస్ చౌహాన్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపీ, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఇతర అధికారులు టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

'భూ భారతి'తో ప్రజల భూ సమస్యలు పరిష్కారం

●మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం ఉమ్మడి బ్యూరో, ఆంధ్రప్రభ : ప్రభుత్వం భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు అంశాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని, ప్రజల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసం బంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మంది రంలో మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగు లేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ధరణి చట్టాన్ని ప్రక్షాళన చేసి, ప్రజలు మెచ్చే విధంగా భూ భారతి చట్టాన్ని తెచ్చామన్నారు. చట్టం విధి విధానాలపై ప్రజల్లో అవగాహన కు మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు చేపట్టినట్లు, రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను 29 జిల్లాల్లో ప్రత్యక్షంగా తాను పర్యటించినట్లు తెలిపారు. ఏ గ్రామం, ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలు ధరనితో ఎన్ని ఇబ్బందులు పడ్డారో చూశానని అన్నారు. అన్ని ప్రాంతాల ప్రజలు, ఆసా ములు భూ భారతి చట్టంపై సంతోషం వెలిబుచ్చా రన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్ల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నామన్నారు. జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి, అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వ హించి, దాదాపు 3200 దరఖాస్తులు స్వీకరించామన్నారు. దరఖాస్తుల్లో 50 శాతానికి పైగా సాదా బైనామ కి సం బంధించి ఉన్నాయని, కోర్ట్ లో సాదా బైనామ కి సంబంధించి కేస్ వెకేట్ కాగానే పరిష్కారానికి చర్యలు చేపడతా మన్నారు. జూన్ 2 నాటికి మొదటి విడత పైలట్ మండలాల అన్ని సమస్యలు, రెండో విడత 28 మండ లాల్లో సత్వర పరిష్కార సమస్య లన్నీ పరిష్కరిస్తామన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధి తో పనిచేస్తా రన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం పేదవారికి ఇస్తుందని మంత్రి తెలిపారు. అందులో 1.95 లక్షల లబ్ధిదారులను ఇప్పటికే ఫైనల్ చేశామన్నారు. మిగతా 2.55 లక్షల లబ్ధిదారులను ఈ నెలాఖరుకు ఫైనల్ చేస్తామన్నారు. రాష్ట్రంలోని 9800 చెంచు, చెంచు ఉపకులాల కుటుంబాలన్నింటికి పూర్తిగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు. జూన్ 2 న కనీసం వేయి ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభోత్సవం చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. లైసెన్స్ సర్వేయర్లకు నోటిఫికేషన్ ఇస్తే, రాష్ట్ర వ్యాప్తంగా 10 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. 50 పనిదినాల్లో వీరికి శిక్షణ ఇచ్చి, అనంతరం పరీక్షపెట్టి, ఉత్తీర్ణత పొందిన వారిని లైసెన్స్డ్ సర్వేయర్ గా గుర్తిస్తా మన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

●ప్రతి మండలానికి 6 నుంచి 8 మంది సర్వేయర్లు● మంత్రి పొంగులేటి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో భూసమస్యల శాశ్వత పరిష్కారానికి కోసం లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామక ప్రక్రియ చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి తెలిపారు. తొలివిడతలో ఐదువేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమించ బోతున్నా మని ఆయన తెలిపారు.నక్షా లేని గ్రామాలు, లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణపై గురువారం మంత్రి అధికారులతో సమీక్షించారు. ఎంపిక చేసిన సర్వేయర్లకు ఈనెల 26 నుంచి ఆయా జిల్లా కేంద్రాల్లోనే శిక్షణా తరగతులను నిర్వహిస్తామని మంత్రి చెప్పారు. రెండు నెలల పాటు వీరికి శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారులు సోమవారం జిల్లా సర్వే అధికారులను సంప్ర దించాలని సూచించారు.

శిక్షణ పూర్తైన వెంటనే ఆయా మండలాల్లో భూవిస్తీర్ణం, భూ లావాదేవీలను బట్టి ఆరు నుంచి ఎనిమిది మంది సర్వేయర్లను నియమిస్తా మని చెప్పారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఎమ్మార్వో, సబ్ రిజిస్ట్రార్ దగ్గర భూములకు సంబంధించిన డాక్యు మెంట్లతో పాటు సర్వే పత్రాన్ని కూడా ముద్రించి జత చేయాలని భూభారతి చట్టంలో పేర్కొనడం జరిగిందన్నారు. ఇందుకు అనుగుణంగానే సర్వే విభాగాన్ని పూర్తి స్థాయిలో బలోపేతం చేస్తున్నామని తెలిపారు

నెలరోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి

రాష్ట్రంలో నిజాం హయం నుంచి సర్వే జరగని, ఇప్పటివరకు సర్వే రికార్డులు లేని 413 నక్షా గ్రామాలలో రీసర్వే చేపడుతున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్ , జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మునాపల్లి (కొత్తది) గ్రామం, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ , ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాలను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఐదు గ్రామాల్లో ముందుగా గ్రామసభలు నిర్వహించి సర్వేకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందని చెప్పారు. నెలరోజుల్లో ఈ సర్వే ప్రక్రియ పూర్తిచేయాలని అధికారులను మంత్రి పొంగులేటి ఆదేశించారు.

GOCL Corporation Limited

CIN: L24292TG1961PLC000876
Registered Office: IDL Road, Kukatpally, Hyderabad-500 072.
Ph: 040-23810671-9; Fax: 040-23813860; Web: www.goclcorp.com; Email Id: secretarial@goclcorp.com

మార్చి 31,2025తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు ఆడిట్ చేసిన కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక యొక్క సారాంశం

(₹ లక్షలలో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	
		31.03.2025 (ఆడిట్ చేసినవి)	31.12.2024 (ఆడిట్ చేయనివి)	31.03.2024 (ఆడిట్ చేసినవి)	31.03.2025 (ఆడిట్ చేసినవి)	31.03.2024 (ఆడిట్ చేసినవి)
1.	కొనసాగుతున్న కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	19348.41	19427.57	20842.82	84435.25	84395.23
2.	నికర లాభం కాలానికి (పన్ను, మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు ముందు) కొనసాగుతున్న కార్యకలాపాల నుండి	2197.39	1819.65	757.90	14282.65	5636.94
3.	నికర లాభం కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు తర్వాత) కొనసాగుతున్న కార్యకలాపాల నుండి	2869.64	1014.42	652.92	13252.00	5946.54
4.	నికర లాభం కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంల తర్వాత) కొనసాగుతున్న కార్యకలాపాల నుండి	1595.51	1774.18	561.74	9275.58	4484.90
5.	నికర లాభం కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంల తర్వాత) నిలిపివేసిన కార్యకలాపాల నుండి	716.41	7466.18	(67.67)	6445.67	340.39
6.	నికర లాభం కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంల తర్వాత) కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల నుండి	2311.92	9240.36	494.07	15721.25	4825.29
7.	మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (కాలానికి (పన్ను తరువాత) లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉంది)	2172.32	11051.60	650.68	17759.73	5985.48
8.	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ₹ 2/- చొప్పున)	991.45	991.45	991.45	991.45	991.45
9.	రిజర్వులు అనగా ఇతర ఈక్విటీ (వార్షికరించబడినవి)	-	-	-	156648.49	140910.60
10.	ప్రతి వాటాకు ఆర్జనలు (₹ 2/- చొప్పున) (కొనసాగుతున్న కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹)	3.22	3.58	1.14	18.71	9.05
11.	ప్రతి వాటా ఆర్జనలు (₹ 2/- చొప్పున) (నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹)	1.45	15.06	(0.14)	13.00	0.68
12.	ప్రతి వాటా ఆర్జనలు కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹)	4.67	18.64	1.00	31.71	9.73

కంపెనీ యొక్క స్టాండ్ అలోన్ ఆడిట్ చేసిన ఆర్థిక నిర్వహణలు సంక్షిప్తంగా దిగువ ఇవ్వబడినవి :

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	
		31.03.2025 (ఆడిట్ చేసినవి)	31.12.2024 (ఆడిట్ చేయనివి)	31.03.2024 (ఆడిట్ చేసినవి)	31.03.2025 (ఆడిట్ చేసినవి)	31.03.2024 (ఆడిట్ చేసినవి)
1.	కొనసాగుతున్న కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	2713.68	3429.45	1987.80	18031.83	8651.86
2.	పన్నుకు ముందు లాభం కొనసాగుతున్న కార్యకలాపాల నుండి	1918.52	2191.76	929.19	13393.43	5129.40
3.	పన్ను తరువాత లాభం కొనసాగుతున్న కార్యకలాపాల నుండి	1261.31	2901.33	705.69	10227.85	3781.19
4.	లాభం/(నష్టం) పన్ను తరువాత నిలిపివేసిన కార్యకలాపాల నుండి	716.41	7466.18	(67.67)	6445.67	340.39
5.	పన్ను తరువాత లాభం కొనసాగుతున్న కార్యకలాపాలు మరియు నిలిపి వేసిన కార్యకలాపాల నుండి	1977.72	10367.51	638.02	16673.52	4121.58
6.	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ₹ 2/- చొప్పున)	991.45	991.45	991.45	991.45	991.45
7.	రిజర్వులు అనగా ఇతర ఈక్విటీ (వార్షికరించబడినవి)	-	-	-	76768.50	62078.26
8.	ప్రతి వాటాకు ఆర్జనలు (₹ 2/- చొప్పున) (కొనసాగుతున్న కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹)	2.54	5.85	1.42	20.63	7.63
9.	ప్రతి వాటా ఆర్జనలు (₹ 2/- చొప్పున) (నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹)	1.45	15.06	(0.14)	13.00	0.69
10.	ప్రతి వాటా ఆర్జనలు కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹)	3.99	20.91	1.28	33.63	8.32

గమనిక:
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ అవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజీలతో దాఖలు చేయబడిన మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్ అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క సవివర నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్చేంజీల వెబ్‌సైట్ అనగా www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.goclcorp.com పై కూడా అందుబాటులో కలవు.

ప్రదేశము : ముంబాయి
తేది : మే 22, 2025

బోర్డు ఉత్తర్వు మేరకు
జిఓసిఎల్ కార్పొరేషన్ లిమిటెడ్ కొరకు
సం/- రవి జైన్
పూర్తికాలపు డైరెక్టర్ మరియు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్
డిఐఎన్ : 09184688

● ENERGETICS ● REALTY
HINDUJA GROUP